ChimataMusic.com

# ఏవేవో.. కలలు కన్నాను..మదిలో..

**చిత్రం: జ్వాల (1985)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: మైలవరపు గోపి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అహ్..అహాహ్..

అహ్హ్..ఆ.. ఆ అ ఆ హ్..

ఏవేవో.. కలలు కన్నాను..

మదిలో..

ఏవేవో.. కలలు కన్నాను..

మదిలో..

మౌన మురళినై.. విరహ వీణనై..

స్వామి గుడికి చేరువైన వేళలో..

ఏవేవో.. కలలు కన్నాను..

మదిలో..

## **చరణం 1:**

సుడిగాలులలో వెలిగే దీపం..

ఈ కోవెలలో ఎటు చేరినదో???

ఏ జన్మ లోని బంధమో??

ఇదే ఋణానుబంధమో??

ఏ జన్మ లోని బంధమో??

ఇదే ఋణానుబంధమో??

నీకు నేను బానిసై..

నాకు నువ్వు బాసటై..

సాగిపోవు వరమె చాలు..

ఏవేవో.. కలలు కన్నాను..

మదిలో..

## **చరణం 2:**

నా కన్నులలో.. వెలుగై నిలిచీ..

సిరివెన్నెలగా.. బ్రతుకే మలచీ..

నిట్టూర్పుగున్న గుండెకి, ఓదార్పు చూపినావురా!!

నిట్టూర్పుగున్న గుండెకి, ఓదార్పు చూపినావురా!!

నాది పేద మనసురా..

కాంచ లేయలేనురా!!

కనుల నీరె కాంచరా..

ఏవేవో.. కలలు కన్నాను..

మదిలో..

మౌన మురళినై.. విరహ వీణనై..

స్వామి గుడికి చేరువైన వేళలో..

ఏవేవో.. కలలు కన్నాను..

మదిలో..